మహిళా బిల్లు అమలును విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఐక్యంగా పోరాడితేనే హక్కులను సాధన సాధ్యం

ఉపాధి హామీని నీరుగార్చి మహిళాల ఉపాధిని దెబ్బతీస్తున్న కేంద్రం

ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)

జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తేవ్వ

నిరికొండ, బతుకమ్మ: మహిళా బిల్లు అమలు చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తు, తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తేవ్వ పేర్కొన్నారు. ఆదివారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీఆధ్వర్యంలో పీ ఓ డబ్ల్యూ డివిజన్ ప్రధానకార్యదర్శి ఆర్ పుష్పలత అధ్యక్షత కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సత్తేవ్వ మాట్లాడుతూ ఈనాడు సమాజంలో మహిళా అంటేనే చిన్న చూపు ఉన్నదని, మహిళా అంటేనే తీవ్రమైన వివక్షత ఉంది అన్నారు. ప్రభుత్వాలు సైతం మహిళలను రెండవ స్థాయి పౌరురాలుగా చూస్తూ అన్ని రంగాల్లో వివక్షతను కనబరుస్తున్నారన్నారు. కేంద్రం సనాతన ధర్మం పేరట మహిళా లను మూఢవిశ్వాసాల చుట్టు తిప్పితు అందవిశ్వాలను పెంపోందిస్తున్నరని ఆమె ఆరోపించారు.ఆడపిల్లలను కనడమే ఆడవాళ్లకు శాపంగా మారిందని , బ్రుణహత్యలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా లను ఇంట, బయట మహిళాలపై ఇంట, బయట దాడులు పెరిగాయన్నారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి రమ మాట్లాడుతూ మహిళాలంత ఐక్యంగా పోరాడితేనే మన హక్కులను సాధిస్తామని, ఉపాధి హామీని నీరుగార్చి మహిళాల ఉపాధిని దెబ్బతీస్తున్న కేంద్రంకు వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.మహిళాలందరు సంఘటితం అయితేనే మనగడ ఉంటుంది అని ఆమె అన్నారు. బలమైన మహిళా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో పీ ఓ డబ్ల్యూ డివిజన్, మండల నాయకులు జి పద్మ, ఎ.సునీత, ఎస్ లతిక, ఎ సావిత్రి, బి విజయ, జె అరుణ, జీ ప్రవీన, ఎన్ లత, బి మణిస, బి సరిత, ఎన్ లత, టీ రాణి, పి జయంతి తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

ముస్లింల అభివృద్ధికి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందే వరకు పోరాడుతాం.

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ, బతుకమ్మ :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాలను అటకెక్కించిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. బాల్కొండ మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిజమైన లౌకికవాదంతో ముస్లిం మైనారిటీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ముస్లింలలో ఉన్న పేదరికాన్ని తొలగించేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి అనేక వినూత్న పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ సరిగ్గా లేదని, ప్రజలకు అందుతున్న అనేక

పథకాలు ఇప్పుడు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. షాదీఖానా నిధులపై నిలదీశారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో బాల్కొండలో షాదీఖానా నిర్మాణం కోసం సెక్రటేరియట్ నుండి ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అనుమతితో సుమారు 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించానని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేయడం లేదా క్యాన్సిల్ చేయడం దురదృష్టకరమని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినా పాత జీవోలను, అభివృద్ధి పనులను కొనసాగించాల్సిన

బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులను ఎందుకు నిలిపివేస్తున్నారని కాంగ్రెస్ నాయకులను, ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన ముస్లిం సోదరులకు సూచించారు. బాల్కొండ షాదీఖానా నిర్మాణం కోసం తాను వ్యక్తిగతంగా పోరాడతానని, నిధులు వచ్చే వరకు విశ్రమించబోనని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

టీ20 ప్రపంచ కప్ 2026 : విశ్వవిజేతగా భారత్

అచ్చిరాదన్న అహ్మదాబాద్ స్టేడియంలో సూర్యసేన.. కివీస్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో టీమిండియా బ్యాటర్లు, బౌలర్లు, ఫీల్డర్లు చెలరేగిన వేళ.. కివీస్ చిత్తు అయింది. 256 పరుగుల ఛేదనకు దిగిన న్యూజిలాండ్.. 159కే ఆలౌటైంది. టీమిండియా నిర్దేశించిన 256 పరుగుల ఛేదనలో కివీస్ బ్యాటర్లు పూర్తిగా చేతులెత్తేశారు. టిమ్ సీఫర్ట్(52), కెప్టెన్ శాంట్నర్(43) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయారు. టీమిండియా బౌలర్ల ధాటికి వరుసగా పెవిలియన్ బాట పట్టారు. బుమ్రా 4, అక్షర్ పటేల్ 3, హార్దిక్ పాండ్య, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలొక వికెట్ పడగొట్టారు.

టీమిండియా బ్యాటర్ల విధ్వంసం

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. కివీస్ బౌలర్లకు చల్లటి సాయంత్రం వేళ ముచ్చెమటలు పట్టించారు. అభిషేక్ శర్మ(52), సంజు శాంసన్(89), ఇషాన్ కిషన్(54) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ఆఖరిలో వచ్చిన దూబే(26బి) మెరిపించాడు. బ్యాటర్ల విధ్వంసానికి టీమిండియా 5 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లలో నీషమ్ 3, రచిన్ రవీంద్ర, హెన్రీ తలొక వికెట్ పడగొట్టారు.

శ్రమైక దైవిక సౌందర్యానుభూతితో మొదలైన ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రం ఆలయం నిర్మా ణం చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా పుష్కర బ్రహ్మోత్సవాలను ఆంగరంగ వైభవంగా ప్రారంభిం చారు. ఇందూరు తిరుమల ఆలయానికి స్వామివారు వేంచేసి పన్నెండు సంవత్సరాలు పూర్తయి పదమూడవ సంవత్సరంలో అడుగిడుతున్న ఈ శుభ సందర్భంలో పుష్కర బ్రహ్మోత్స వాలు నిర్వహించడం జరుగుతుం దని అర్చక స్వాములు రోహిత్ కుమారాచార్య అన్నారు. ఆలయం ఏర్పడి పన్నెండు సంవత్సరాలు పూర్తయినాక స్వామివారి ప్రాభవం రెట్టింపుగా ఉంటుందని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొంటే సకల శుభాలు కలుగు తాయని అన్నారు. బ్రహ్మోత్సవా లంటే అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు వేంకటేశ్వర స్వామికి చాలా ఇష్టమని, లోకకళ్యాణార్థం చేస్తున్న బ్రహ్మోత్సవాలు అంటే స్వామికి అత్యంత ప్రీతికరమని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటే అధిక పుణ్య ఫలమని అన్నారు. అదే విధంగా ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు అత్యంత కనులపండుగగా జరగడం ఈ ప్రాంతానికి శుభిక్షం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీనివాసాచార్యులు, ఆలయ ధర్మకర్తలు నర్సింహ రెడ్డి, విజయసింహారెడ్డి, సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారా చార్య, నరాల సుధాకర్, నర్సారెడ్డి, రమేష్, మురళి, భాస్కర్, సురేష్, గంగారెడ్డి, సాయిలు, సాయి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

మైక్రోవేవ్‌లో ఆహారాన్ని వండేటప్పుడు మూత పెట్టాలా.. వద్దా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?

నేటి తరుణంలో మైక్రోవేవ్ వాడడం అనేది ఒక సాధారణ విషయమైనది అని చెప్పవచ్చు. చాలా సులభంగా మైక్రోవేవ్ లో ఆహారాన్ని తయారు చేసుకోవచ్చు. ఆహారాన్ని లోపల పెట్టి చిన్న బటన్ నొక్కితే చాలు సరిపోతుంది అని అనుకుంటారు. కానీ చాలా మందికి ఎప్పుడూ ఒక సందేహం ఉంటూనే ఉంటుంది అని చెప్పవచ్చు. మైక్రోవేవ్ లో వండేటప్పుడు మూత పెట్టాలా.. వద్దా.. అనే సందేహం వస్తూనే ఉంటుంది. ఇది చిన్న విషయంగానే అనిపించినా పోషకా లు, భద్రత, ఆహారం గుణం పరంగా ఇది ప్రభావాన్ని చూపిస్తుం దని నిపుణులు చెబుతున్నారు. మైక్రోవేవ్ లో ఆహారం వండే విధానం కొంచెం భిన్నంగా ఉంటుంది. ఇందులోని నీటి అణువులు వేగంగా కంపించేటట్లు మైక్రోవేవ్ తరంగాలు పని చేస్తాయి. ఆ కంపన వల్ల వేడి ఉత్పత్తి అయ్యి ఆహారాన్ని లోపల నుండి ఉడికిస్తుంది. మైక్రోవేవ్ లో ఆహారం లోపల నుంచే వేడి పుడుతుంది. అందుకే మైక్రోవేవ్ లో ఆహారంలో ఉండే తేమ చాలా ముఖ్యమైనది.

మూత పెట్టి వండితే..
మైక్రోవేవ్ లో మూత పెట్టి వండితే ఆవిరి లోపలే ఉంటుంది. దీంతో ఆహారం సమానంగా వేడి అవుతుంది. తేమ తగ్గిపోదు. వంట సమయం కూడా తగ్గుతుంది. తక్కువ సమయం ఉడకడం వల్ల విటమిన్ సి, ఫోలేట్ వంటి కొన్ని యాంటీ ఆక్సిడెంట్లు నిల్వ ఉంటాయి. ఇక మూత లేకుండా వండితే ఆవిరి బయటకు పోతుంది. ఆహారం పైభాగం త్వరగా ఎండిపోతుంది. కొన్ని చోట్ల అధికంగా వేడి పుడుతుంది. ఇలా వండితే పోషకాల నష్టం ఎక్కువగా ఉంటుంది. అలాగే మైక్రోవేవ్ లో వండేటప్పుడు కొన్ని చోట్ల వేడి అధికంగా ఉంటుంది. కొన్ని చోట్ల తక్కువగా ఉంటుంది. మైక్రోవేవ్ లో వండడంలో వచ్చిన పెద్ద సమస్య ఇదే అని చెప్పవచ్చు. ఇలా ఉడకడం వల్ల బ్యాక్టీరియా పూర్తిగా చనిపోదు. మూత పెట్టి వడడం వల్ల ఆవిరి కారణంగా వేడి సమానంగా ఉంటుంది. కనుక ఆహారం సురక్షితంగా వండే అవకాశాలు పెరుగుతాయి.

ఇలా చేయాలి..
అలాగే మూత పెట్టి వండడం వల్ల కూరగాయల రంగు మెరుగ్గా ఉంటుంది. వాటి సహజమైన రంగు, నిగారింపు, రుచి నిల్వ ఉంటాయి. మూత లేకుండా వండడం వల్ల కూరగాయలు ఎండిపోవడంతో పాటు గట్టిగా అవుతాయి.

ట్వంటీ ట్వంటీ కాదు బాల్ టూ బాల్

వారే సీరిస్ ప్రారంభం మొదలుకుని ఫైనల్ వరకు ఐడిలను జారీ చేయడం, డబ్బులను యూపీఏల ద్వారా చెల్లింపులను చేసుకుని లక్షల రూపాయలు పోగేసుకున్నట్లు తెలిసింది. మొత్తానికి టీ 20 వరల్డ్ కప్ సాధారణ క్రికెట్ ప్రేమికులకు అంతగా ఆసందాన్ని ఇచ్చిందో లేదో కానీ బెట్టింగ్ రాయుళ్ళకు మాత్రం కాసుల వర్షాన్ని కురిపించింది. అదే సమయంలో కొందరినీ ఆర్థికంగా దెబ్బతీసింది. ఆన్ లైన్ బెట్టింగ్ కోసం చాలా మంది అప్పులు చేయడంతో పాటు బంగారంతో పాటు వాహనాలను తనఖా పెట్టి మరీ బెట్టింగ్ ఆడినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వ్యవహారంలో జరిగిన సష్టమేమిటో తెలియాలంటే కొన్ని గంటలు ఆగాల్సిందే. ఆదివారం జరిగిన ఆన్ లైన్ బెట్టింగ్ తో ఫోన్ లన్నీ బిజీబిజీగా గంటలకొద్ది గడిచాయని చెప్పాలి. చాలా మంది ఫోన్ లో క్రికెట్ చూస్తున్నామని చెబుతున్న వారే వెనుక నుంచి బెట్టింగ్ ఆడినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఈ సీజన్ లో ఉమ్మడి జిల్లాలోనే కోట్ల రూపాయలు చేతులు మారినట్లు సమాచారం.